

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు తిరుపతి


గురువారం 01 జనవరి 2026 పేజీలు 10
















## పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చెయ్యండి

### జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో పట్టాదారు పాస్ పుస్తకాలను పట్టాదారులకు పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య అధికారులను ఆదే శించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని వీసీ హాల్ నుండి డిఆర్ఓ నరసింహు లు తో కలిసి జిల్లాలోని ఆర్డీఓలు, తహ శీల్దార్లు, వీఆర్ఓలు, మండల సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. జెసి మాట్లాడుతూ ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యేలు మరియు ప్రజా ప్రతినిధుల సమక్షంలో 2వ తేదీ నుండి బీహెచ్‌పీ పాస్‌బు క్లను జారీ చేయాలని ఆదేశించారు.



5 లో

## కుప్పంను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి
# సీఎం ప్రత్యేక ప్రణాళికలు



## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో
# పురుగులు, రాళ్లు..!

- సరిగా ఉడకని గుడ్లు, ఎక్స్పైర్ అయిన చిక్కిలు!
- ఆ భోజనం తినలేక ఇంటి నుండి క్యారీలు తెచ్చుకుంటున్న పిల్లలు!
- మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులుగా ఉన్న స్కూల్లోనే ఈ ఉదంతం!

**పుంగనూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా ప్రతి స్కూల్లోనూ విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారు. అయితే పుంగనూరు మండలం లో ఎంఈఓ నటరాజ రెడ్డి ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పిల్లలు తింటున్న మధ్యాహ్నం భోజనంలో రాళ్లు పురుగులు వస్తున్నాయని అలాగే సాంబార్లు ఏమాత్రం తినడానికి బాగా లేవని మాకు ఇస్తున్న చిక్కిలి కూడా ఎక్స్పైర్ డేట్ అయిపోయిన వేనని అందువల్లే మా తల్లిదండ్రులకు ,తెలుపగా మాకు ఇంటింటి నుండి క్యారీ తీసుకు వెళ్ళమన్నారని మిగతా 2లో..



## సామాజిక పెన్షన్ల పంపిణీ

- జిల్లాలో 2.67 లక్షల మందికి రూ. 115.17 కోట్లు పెన్షన్ల పంపిణీ
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

5లో..

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో పురుగులు రాళ్లు

మొదటిపేజీ తరువాయి





మేజర్ న్యూస్ కు బుధవారం స్కూల్ విద్యార్థులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని పిల్లలు తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇదే విషయమై బసవరాజా స్కూల్ చైర్మన్ వెంకటరమణను వివరణ కోరగా: ఈ విషయం మై గతంలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు నా ద ృష్టికి తీసుకు వచ్చారని నేను కూడా ఎంఈఓ ద ృష్టికి తీసుకువెళ్లాలని వంటవారిని మార్చమని చెప్పానని రెండు రోజుల్లోనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎం ఈ ఓ నటరాజు రెడ్డిని వివరణ కోరగా: పిల్లలు తింటున్న అన్నం, కోడిగుడ్డు సరిగా ఉడకడం లేదని రాళ్లు కూడా వస్తున్నాయని పిల్లలు కూడా ఇంటి నుండి క్యారియర్లు తెచ్చుకుంటున్నారు వాస్తవమే మా స్కూల్ నందు వంట మనసులను రెండు రోజుల్లో మార్చేస్తామని తెలిపారు.

# పింఛను పంపిణీ - ఒక సామాజిక బాధ్యత

- డా.యం.ఉమేష్ రావు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** వృద్ధాప్యం, అనారోగ్యం, వైకల్యం వంటి సమస్యలను ఎదుర్కొంటున్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు భద్రత కల్పించడం కోసం ఉద్దేశించిన పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం అనేది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పిలుపు మేరకు ఈరోజు స్థానిక 18 వవార్డు పరిధిలోని పూసల వీధి నందు ఎన్టీఆ ర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొ నడం జరిగింది. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందు కుంటున్న లక్షలాది మంది లబ్ధిదారులకు ఒక రోజు ముందుగానే పింఛను సొమ్ము అందిస్తున్న



చంద్రబాబు గారికి మరియు వారి ప్రభుత్వానికి పింఛను లబ్ధిదారులు ధన్యవాదాలు తెలుపుకు న్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.50 వేల కోట్లకుపైగా పింఛన్లపై ఖర్చు పెట్టిందని, డిసెంబర్ నెలకు గాను 63.12 లక్షల మందికి పింఛను ఇచ్చేందు కు రూ.2743 కోట్లు విడుదల చేసి, 1 వతేది పింఛను ఇవ్వాల్సి ఉన్నప్పటికీ... కొత్త ఏడాది సందర్భంగా ఒక రోజు ముందే 31వ తేదీనే లబ్దిదారుల ఇళ్ల వద్దకే పింఛన్ తీసుకునే ఏర్పాట్లు చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం చేపట్టిం దని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే పింఛను పంపిణీ కార్యక్రమం మాకు అత్యంత సంత ృప్తిని కలిగించే సంక్షేమ కార్యక్రమం అని తెలియజేస్తు న్నాము. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పురపాలక 18 వవార్డు మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు సయ్యద్ చాంద్ బాషా, 52 వ బూత్ కన్వీనర్ గాజుల భగత్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు నుంచి కాణిపాకంకు ప్రతి ఐదు నిమిషాలకు ఒక్క బస్సు



**ఐరాల,(మేజర్ న్యూస్)** నేటి నుండి నూతన సంవత్సరం పర్వదినాన్ని పురస్కరించుకొని కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సందర్శనార్థం తరలి వచ్చే భక్తులు సౌకర్యార్థం శ్రీ రాము ఆదేశాలు మేరకు చిత్తూరు ఆర్టీసీ ఒకటవ డిపో నుంచి ప్రతి ఐదు నిమాషాలకు ఒక్క బస్సు ఆర్టీసీ బస్సు సర్వీసు ను నడుపుతున్న ట్లు చిత్తూరు ఆర్టీసీ ఒకటవ డిపో మేనేజర్ యం.కృష్ణ మూర్తి తెలిపారు. అదేవిధంగా పాటూరు,ఐరాల, నుండి కాణిపాకం కు ప్రతి 20 నిమ షాలకు ఒక్క ఆర్టీసీ బస్సు సర్వీసు సౌకర్యం కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ పేర్కొన్నారు. కావున పలువురు భక్తులు చిత్తూరు జిల్లా పుర ప్రజలు, ఈప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణ సోకార్యాన్ని పలువురు మహిళలు సద్వినియోగం చేసుకొని, కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ని సందర్శించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని చిత్తూరు ఒకటవ ఆర్టీసీ డిపో మేనేజర్ యం.కృష్ణమూర్తి కోరారు.

## శతావధాని మురళిని సన్మానిస్తున్న దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి శుకబ్రహ్మాశ్రమం పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి ఆధ్వర్యంలో అంబరీషో పాఖ్యానం ధార్మిక భాగవత ప్రవచనములు ఆఖరి రోజు సందర్భంగా ఉపన్యాసకులు పూజ్యశ్రీ ఉపన్యాసకులు కళారత్న



శతావధాని ఆముదాల మురళిని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక శేష వస్త్రం సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి, పేట జనార్దన్, శశి కుమార్, మురారి స్వరూప్, గరికిపాటి రమేష్, ముని క ృష్ణ?రెడ్డి, ఉదయ్ కుమార్, మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వికృతమాల ప్రభుత్వ గృహాలు పరిశీలించిన సిపిఐ నారాయణ

### - మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ కు వినతి

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తి నియోజక వర్గం ఏర్పేడు మండలం విక ృతమాల పంచాయతీ ప్రభుత్వ గృహాలలో త్వరిత గతన మౌలిక సదుపా యాలు కల్పన దిశగా ప్రభుత్వ అధికారులు



పనిచేయాలని బుధవారం ప్రభుత్వ గ ృహాలను సందర్శించి జిల్లా కలెక్టర్తో సిపిఐ పార్టీ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ కోరగా స్పందించిన జిల్లా కలెక్టర్ జెసిబి లతో ముళ్లపో దులను తొలగించి కనీస సదుపాయాలకు తోడ్పడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ మురళి నియోజకవర్గ జనమాల గురవయ్య, ఏర్పేడు మండల కార్యదర్శి సర్దార్ శివ, రేణిగుంట మండల కార్యదర్శి వైవిస్ మనీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, స్ట్రీట్ వండర్స్ యూనియన్ నాయకులు జనార్దన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ను బుధవారం కలెక్టర్ నిశాంత్ కుమార్ సందర్శించారు. ఆయనకు ఎం ఆర్ ఓ రాము మున్సి పల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి సి ఐ సుబ్బరాయుడు



మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష సీనియర్ టిడిపి నాయకులు సి.వి.రెడ్డి, పోలీస్ గిరి, ఏ ఎం సి చైర్మన్ సమీపతి యాదవ్ పుష్పగుచ్చమిచ్చి స్వాగతం పలికారు. అనంతరం తూర్పు మొగసాలు దగ్గర ఉన్న టిటిడి కళ్యాణమండపం రోడ్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పనింద్ర మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్-యూనివర్శిటీ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు కుప్పం ఇంజనీరింగ్ కళాశాల

**కుప్పం,మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్-యూనివర్శిటీ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో కుప్పం ఇంజనీరింగ్ కళాశాల పురుషులు మరియు మహిళల




జట్టులు పాల్గొననున్నట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ బి. సి. నాగరాజ్, వైస్-చైర్మన్ డాక్టర్ ఎన్.సునీల్ రాజ్ లు తెలిపారు.కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ శిక్షణ శిబిరం తర్వాత జెఎన్టియుఎ అబ్బాయిలు మరియు అమ్మా యిల బ్యాడ్మింటన్ టీమ్స్ ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ షటిల్ టోర్నమెంట్లో పాల్గొన డానికి బయలుదేరాయి అని వారు తెలిపారు. జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం (జెఎన్టియుఎ) జట్లు కుప్పం ఇంజనీరింగ్ కళాశాల నుండి ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్-యూని వర్సిటీ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పాల్గొన డానికి బయలుదేరాయి, పురుషులు మరియు మహిళల విభాగాలలో విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తు న్నాయి అన్నారు. పురుషుల జట్టు 3 జనవరి 2026 న విజయవాడలోని కె.ఎల్. యూనివర్సిటీలో పోటీపడ నున్నది, అలాగే మహిళల జట్టు 6 జనవరి 2026 న రాజమండ్రిలోని జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలో పోటీపడనుంది. ఈ టోర్నీ దక్షిణ జోన్ నుండి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల నుండి జట్లు పాల్గొంటున్నాయి.ముందుగా, పోటీకి ఆటగాళ్లను సిద్ధం చేయడానికి మరియు వారి పనితీరు సంసిద్ధతను పెంచడానికి కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంపిక ట్రయల్స్ మరియు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ బి. సి. నాగరాజ్, వైస్-చైర్మన్, డాక్టర్ ఎన్. సునీల్ రాజ్, ప్రిన్సిపాల్, డాక్టర్ ఎస్. సుధాకర్ బాబు,వైస్-ప్రిన్సిపాల్, డాక్టర్ ఎస్. బాస్కరన్, ఫిజికల్ డైరెక్టర్ సతీష్ కుమార్ లు ఎంపికైన ఆటగాళ్లను అభినందించారు.

## ఎమ్మెల్యేచే సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** 2026 నూతన సంవత్సరం సూర్య దినపత్రిక కేలండర్ ను గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ బుధవారం ఆవిష్క రించారు. వెదురుకుప్పం మండలం అల్లమడుగు జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెదురు కుప్పం తహసిల్దారు బాబు, ఎంపీడీవో పురుషోత్తం, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోహన మురళి, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, గంటా వారి పల్లి తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు బండి విష్ణువర్ధన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి, దేవళం పేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ గుణశేఖర్, ఎస్ఆర్ పురం సింగిల్ విండో డైరెక్టర్ నాగరాజు, జీడి నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్, జనసేన నాయకుడు చందు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## యోగా చేయండి విద్యార్థులు ఒత్తిడి నుండి ఉపశమనం పొందండి

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** చదువుకున్న విద్యార్థులు ప్రతిరోజు ఉదయం యోగా చేసి ఆర్యోగ్యంగా సంతోషంతో పాటు మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చునని పతాంజలి యోగ శిక్షకులు కుమార్ దేరంగుల, పవన్ కుమార్ తెలియజేశారు. తిరుపతి క్రాంతి నగర్ లో మోడల్ ప్రైమరీ స్కూల్ నందు బుధవారం విద్యార్థులకు యోగ పై బేసిక్ లెవలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశించినట్లు ప్రతి స్కూల్లో విద్యార్థులు యోగ చేసి వారిలో ఒత్తిడి నుండి కాపాడుకోవడానికి, ఆత్మవిశ్వాసం పెంచుకోవడానికి నిత్యం యోగ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం పతాంజలి యోగా జిల్లా ప్రభారి కైలాష్ సింగ్ రాజు పురోహిత్, భారత్ స్వాభిమాన్ జిల్లా ప్రభారి క ృష్ణయ్య, ఆధ్వర్యంలో నిర్వహించారు.



## పీజీ పరీక్షలు వాయిదా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలో ఈనెల 5వ తేదీ నుంచి జరగాల్సిన ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ కోర్సులకు సంబంధించిన మూడవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ రాజామాణిక్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెట్ పరీక్ష నేపథ్యం పీజీ పరీక్షలను ఆనెల 21వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు తెలియజేశారు. విద్యార్థులు పరీక్షలు వాయిదా వేయాలని పలు మార్లు అధికారులను సంప్రదించి వినతిపత్రం అందజేశారు. దీంతో అధికారులు పరీక్షలను వాయిదా వేశారు.

## ఎయిర్ ఫోర్స్ ఆటాచ్మెంట్ క్యాంపులో ఎన్సీసీ విద్యార్థి ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రం దిండిగల్ వేదికగా ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ఎయిర్ ఫోర్స్ అటాచ్మెంట్ క్యాంప్లో ఎన్సీసీ విద్యార్థి దితిన్ పాల్గొని ప్రతిభచూపి ప్రశంసాపత్రాన్ని పొందారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థిని ప్రిన్సిపల్ డాక్టర్ బి సత్యనారాయణ బుధవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్లయిట్ లెఫ్టినెంట్ పి.ఉదయ, కళాశాల ఫైన్ ఆర్ట్స్ కన్వీనర్ డా.జె.కొండలరావు, డా.ఎన్.జగదీష్ కుమార్, డా.కే.కోటేశ్వరయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.



## అప్రంటీస్కిప్‌కు దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ లైబ్రరీలో ఏడాది కాలవ్యవధికి లైబ్రరీ అప్రెంటీస్ షిప్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లైబ్రేరియన్ ప్రొఫెసర్ సురేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ గా ఎమ్ఎల్ఐఎస్సీ కోర్సులల్లో 55శాతం ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అర్హులని తెలియజేశారు. మొత్తం 7ఖాలీలు ఉన్నాయని అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 17లోపు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## కడపనత్తం ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపీ

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని కడపనత్తం ఉన్నత పాఠశాలను ఎంపీపీ రెడ్డెప్ప బుధవారం సందర్శించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు మరుగుదొడ్ల శుభ్రత ఎలా ఉందో పరిశీలించారు పాఠశాల అభివృధి గురించి ప్రధానోపాధ్యాయులతో చర్చించి, తనవంతు సహాయా సహకారాలు అందిస్తానని తెలిపారు. వీరితో పాటు వైసీపీ నాయకులు ఉన్నారు.



## పార్టీలకతీతంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పార్టీలు కచ్చితంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు ఏపీ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు అన్నారు. బుధవారం శ్రీరామాపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పింఛన్లను ప్రతినెల క్రమం తప్పకుండా పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఒకటవ తారీకు ఆదివారం ఇతర సెల్వతుల సెలవు దినాలు అయితే 31వ తేదీ పింఛన్లు అందించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. పంచాయతీ బలిజపల్లి గ్రామంలో టిడిపి నాయకులు నూనె రాజేష్ సుగుణమ్మ ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తలకు పింఛన్లు మంజూరు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి నాయకులు రామిరెడ్డి డిప్యూటీ మండల అభివృద్ధి అధికారిని తేజ పంచాయతీ కార్యదర్శి చంద్రబాబు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ-ఎమ్మెల్యే

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమిప్రభుత్వం అధికారాన్ని చేపట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లకు మహార్దశ కలిగిందని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ స్పష్టం చేశారు. మండలంలోని ఆళ్ళమడుగు గ్రామంలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు. కార్యక్ర మంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో రోడ్లు అద్వానంగా ఉండేవని, వీటిని గుర్తించి రోడ్డుబాగు కోసం నిధులను మంజూరు చేపించడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలోని తిరుమలయ్య పల్లి, అగ్గిచేనుపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. మండలంలోని ఆళ్ళమడుగులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెదురుకుప్పం తహసిల్దారు బాబు, ఎంపీడీవో పురుషోత్తం, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి, సింగిల్ విండో చైర్మన్ బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీనాథ్, పార్లమెంటు నిర్వాహక కార్యదర్శి చంగ్రాయి రెడ్డి, గంటవారి పల్లి తెలుగుదేశం పార్టీ యువనాయకుడు బండి విష్ణువర్ధన్ రెడ్డి, తెలుగుదేశంపార్టీ నాయకులు వెంకటరమణారెడ్డి, గుణశేఖర్, సుధాకర్, నాగిరెడ్డి, రవి, కార్యకర్తలు పాల్గొన్నారు



## భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని చిట్టమూరు మండలంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని పలు వెంకటేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మల్లాంలోని వళ్ళీ, దేవసేనా సమేత స్వయంభు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మల్లాం ఆలయ ప్రాంగణంలోని వెంకటేశ్వరస్వామికి ఆలయ కమిటీ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. నైమిశారణ్య శ్రీ వారాహి పీఠాధిపతులు హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు బాలబ్రహ్మానంద సరస్వతి స్వామిచే ముక్కోటి పర్వదినాన తత్వం ప్రవచన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముక్కోటి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విశిష్టతను గూర్చి స్వామి వారు వివరించారు. మూలవిరాట్‌కు ప్రత్యేక పుష్పాలంకరణలు ఆకట్టుకున్నాయి. మండలంలోని కొత్తగుంట, ఆలేటిపాడు, గుణపాడు పలు వెంకటేశ్వర స్వామి ఆలయాలలోని మూలవిరాట్లను ప్రత్యేక పుష్పాలంకరణలతో, ఆలయాలను విద్యుత్ దీపాలంకరణతో శోభాయమానంగా తీర్చి దిద్దారు. పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. మల్లాంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.




## విద్యార్థులకు మోటివేషన్ ప్రోగ్రాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి నేతృత్వంలో నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు ప్రేరణ మోటివేషన్ ప్రోగ్రాం బుధవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ముందుగా విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నిర్దిష్ట మార్గంలో ప్రవర్తించడానికి లేదా వ్యవహరించడానికి జీవితంలో లక్ష్యాలను సాధించడానికి సరైన స్ఫూర్తి అవసరమని పేర్కొన్నారు. టీటీడీ యాజమాన్యం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత అధ్యాపకురాలు డాక్టర్ మీనా కుమారి విద్యార్థినులను లక్ష్యాల వైపు నడిపించడానికి మనలో అంతర్గత శక్తి అవసరమన్నారు. మనసు చెప్పింది కాకుండా బుద్ధి చెప్పింది మనం వింటూ ఉండాలన్నారు. అనంతరం అధ్యాపకులు వారిలో మానసిక ఉత్సాహాన్ని నింపారు. ఈకార్యక్రమంలో డా. జయమ్మ, డా.స్నేహలత, డా.స్వర్ణ, డా. జానకి రామిరెడ్డి, విజయ పాల్గొన్నారు.



## భక్తులకు అన్నదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైకుంఠ ద్వాదశిని పురస్కరించుకుని రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు. ముందుగా కళాకారులు తిరుపతి గ్రామ దేవత శక్తి స్వరూపిణి తాతయ్యగుంట గంగమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలు శ్రీవెంకటేశ్వర స్వామి స్వయాన చెల్లెలైన తాతయ్యగుంట గంగమ్మకు కూడా అంతే విశిష్టత అని పేర్కొన్నారు. నేడు ద్వాదశి రోజున అమ్మవారిని దర్శించుకుని భక్తులు అన్న ప్రసాదాలు వితరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేఎన్.రాజా, సుబ్రహ్మణ్యం రెడ్డి, డిపి ఆనంద్, పొన్నాల జేజిరెడ్డి, మునేంద్ర రెడ్డి, మనోజ్ఞలు, పలువురు కళాకారులు పాల్గొన్నారు.



## అల్లుడిపై పెట్రోల్ పోసి నిప్పుఅంటించిన మామ

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా బంగారుపేటకి చెందిన సుబ్బారాయుడు అనే వ్యక్తి తన కూతురు భర్త అయిన హరిప్రసాద్‌పై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. గత కొంత కాలంగా కూతురికి అల్లుడికి తరుచుగా గొడవలు జరుగుతుండడమే అందుకు కారణం. ఈరోజు కూడా తాగేసి వచ్చి తన కూతురితో గొడవ పడడం చుసిన సుబ్బారాయుడు ఆవేశంతో పెట్రోల్ అల్లుడి ఒంటి మీద పోసి అంటించాడు. తీవ్ర గాయలతో ఉన్న హరిప్రసాద్‌ను అక్కడ ఉన్న వారు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీస్‌లు క్షత్తగాత్రుడిని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## ఎమ్మెల్యేచే మల్లాం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి క్యాలెండర్ ఆవిష్కరణ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా చిట్టమూరు మండలం మల్లాంలోని వళ్ళీ, దేవసేనా సమేత స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఆలయ కమిటీ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి, తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో గూడూరులో ఎమ్మెల్యే చేతుల మీదుగా స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ ప్రాంతం రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కరుణాకటాక్షాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు పిఏసిఎస్ అధ్యక్షులు గుండు బోయిన కస్తూరయ్య యాదవ్, వాకాడు ఏఎంసి డైరెక్టర్ మారంరెడ్డి జనార్దన్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడు,కేతిరెడ్డి మోహన్ రెడ్డి, మనోజ్ రెడ్డి, బసిరెడ్డి కృష్ణారెడ్డి, గుంపర్ల చిన్నారావు, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.



# పింఛన్ల పంపిణీలో చరిత్ర సృష్టిస్తున్న కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే



**గూడూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వైపు అందరూ చూసేలా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు వైసిపి పాపాలను ప్రక్షాళన చేస్తూ కొత్త ఒరవడి సృష్టిస్తున్నట్లు ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం పట్టణంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఎల్ఏకి పట్టణంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతూ నిర్ణయం తీసుకోవడంతో పార్టీ క్యాడర్‌తో పాటు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నూతనసంవత్సరం నేపథ్యంలో ఒక రోజు ముందుగానే పింఛన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పింఛన్ల పథకానికి ఏడాదికి రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తోందని ఇప్పటి వరకు రూ.50వేలకోట్లు లబ్ధిదారులకు అందించింది. పింఛన్‌ను రూ.2వేలు నుంచి రూ.3వేలకు పెంచేందుకు గత ప్రభుత్వం ఐదేళ్లు పట్టిందని చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వస్తూనే అమలు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు సూపర్‌సిక్స్ పథకాలు అమలుతో ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నట్లు తెలిపారు. తాజాగా హామీ ఇవ్వని దివ్యాంగులకు కూడా ప్రభుత్వం ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలులోకి తెస్తుందన్నారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు గత ప్రభుత్వం కంటే అభివృద్ధిలోనూ ముందున్నట్లు పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ లాంటి కీలకశాఖలకు పూర్వవైభవం సంతరించుకుంటున్నాయన్నారు. బిందు తుంపర్ల సేద్యంలో రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపినట్లు తెలిపారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వాళ్లు భారీ దోపిడీ చేస్తే అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులు కార్యకర్తలదే అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు తానెప్పటికీ రుణపడి ఉంటానన్నారు. ఎంఎల్ఏని వార్డులు ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీమ్, ఇశ్రాయేల్‌కుమార్, మస్తాన్ నాయుడు, చంద్రమౌళి నాయుడు, శివకుమార్, ఏసుపాక పెంచలయ్య, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించండి : ఎమ్మెల్యే గురజాల

**గుడిపాల మేజర్‌న్యూస్:** గ్రామాల్లో ప్రజలకు స్వర్ణ గ్రామం (గ్రామ సచివాలయం) ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. బుధవారం గుడిపాల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో స్వర్ణ గ్రామం కార్యాలయాలకు ప్రింటర్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, సులభతరమైన సేవలు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పరిపాలనా వ్యవస్థల్లో మార్పులు తెస్తుందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలు సులభంగా ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎనిమిది స్వర్ణ గ్రామం కార్యాలయాలకు ప్రింటర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శిరీష, తహశీల్దారు శ్రీనివాసులు, ఏఈలు ప్రసాద్‌నాయుడు, పవన్, మాజీ జడ్పీటీసీలు బాలాజీ నాయుడు, సునీత, సింగల్ విండో చైర్మన్ ప్రతాప్ నాయుడు, మాజీ ఎంపీపీ నాగరాజు యాదవ్, తెదేపా ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం యాదవ్, వైస్ ప్రెసిడెంట్ ధనసింగ్, హేమాద్రి నాయుడు, హరి, జయదేవనాయుడు పాల్గొన్నారు.



# తిరుపతి ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన గొట్టికాటి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తికి వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు, దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ డిఆర్యుసిసి సభ్యులు, మండలంలోని మొలకలపూడికి చెందిన గొట్టికాటి రవీంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే సభ్యులుగా గొట్టికాటికి పదవి కట్టబెట్టడంపై వైఎస్ఆర్సీపీ చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలో ఎంపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, కృతజ్ఞతలు తెలిపినట్లు మేజర్‌న్యూస్‌కు తెలిపారు.



# చిట్టమూరును తిరుపతిలో కొనసాగించడంపై తెదేపా సంబరాలు

**ప్రజల ఆకాంక్షలను గౌరవించిన పాలకులకు పాలాభిషేకం**

**కూటమి ప్రభుత్వానికి చిట్టమూరు ప్రజలు రుణపడి ఉంటారు.. గణపర్తి కిషోర్ నాయుడు**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ప్రజాభీష్టం మేరకు రాష్ట్రంలో జిల్లాల మార్పులు చేర్పుల్లో భాగంగా కూటమి ప్రభుత్వం చిట్టమూరును తిరుపతిలో కొనసాగించడంపై తెలుగుదేశంపార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్‌నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగుంటలో సంబరాలు నిర్వహించారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ బాబు,స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశం



సునీల్‌కుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త కొండపాటి గంగాప్రసాద్ చిత్రపటాలకు కొత్తగుంట కూడలిలో పాలాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించారు. పలువురు మాట్లా డుతూ చిట్టమూరు మండలాన్ని తిరుపతిలో కొనసాగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రజల నుండి వచ్చిన వినతులను పరిశీలించి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం తీసుకు న్న నిర్ణయం ప్రజామన్ననలు అందుకుందన్నారు. 2024 ఎన్నికల సందర్భంగా గూడూరు ప్రజలకు చంద్రబాబునాయుడు, లోకేష్‌బాబులు ఇచ్చిన హామీలను సమన్వయంతో సమ న్యాయం చేసి అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. గూడూరు నియోజకవర్గం లోని అన్ని మండలాల ప్రజలు సౌకర్యాలు, ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు పిఏసిఎస్ అధ్యక్షులు గుండుబోయిన కస్తూరయ్య యాదవ్,వాకాడు ఏఎంసి డైరెక్టర్ మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడు, కేతిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు మేరిగల మధుసూదన్ యాదవ్, కాపులూరు చెంచురామయ్య ఆచారి, పఠాన్ బషీర్ ఖాన్, పలువురు మండల నాయకులు, కార్యకర్తలు చిట్టమూరును తిరుపతిలో కొనసాగించడంపై నిర్వహించిన సంబరాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తికి చెన్నై పోలీసులు, రాయుడు మర్డర్ కేసు పూర్వపరాలు పరిశీలన

**మర్డర్ కేసులో సంబంధం ఉన్న పలువురిని విచారణ**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ మాజీ ఇంచార్జి వినుత కోటా డ్రైవర్ రాయుడు హత్య కేసులో బిగ్గెస్ట్ ట్విస్ట్‌ఈ కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో సూత్రధారులు, పాత్రదారులు రాజకీయంగా ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. కేసు విచారణ చెన్నై పోలీసులు చేసి, ఛార్జ్ షీటు ఫైల్ చెయ్యనున్నారు. తమిళనాడు డీజీపీ ఈ కేసును రీఇన్వెస్టిగేషన్ చెయ్యాలని, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌ను ఈ కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా నియమించారు. రాయుడిది మర్డర్ కాదు సూసైడ్ అని పోలీసులు ప్రాథమిక విచారణలో డాక్టర్లు ఇచ్చిన పోస్ట్ మార్టం అనాలిసిస్‌లో తేలినట్టు, రాయుడు కేసులో బలమైన రాజకీయ కుట్ర కోణం ఉందని ప్రాథమికంగా పోలీసులు ఇన్వెస్టిగేషన్‌లో ఆధారాలు లభించాయి.రాయుడు సూసైడ్ చేసుకున్నట్టు బలమైన ఆధారాలు పోలీసులకు దొరికాయి, సూసైడ్ చేసుకున్నందుకు ప్రధానమైన వ్యక్తులు ఉన్నారని, సూసైడ్ నోట్, ఆడియో, వీడియోలు పోలీసులకు అందినట్టు సమాచారం. ఈ పరిణామాలతో ఈ కేసులో బలమైన రాజకీయ కుట్ర కోణాన్ని దృష్టిలో పెట్టుకుని లోతుగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలని అసిస్టెంట్ కమిషనర్ స్థాయి వ్యక్తిని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా తమిళనాడు ఉన్నత పోలీసు అధికారులు నియమించినట్లు తెలిస్తుంది.రాయుడు కేసులో పెట్టిన మర్డర్ సెక్షన్లు 302ను ఆల్టర్ చేసి సూసైడ్ సెక్షన్లు 306 ఌజ/ 108 దీఛీ లు గా ఆల్టర్ చేసి, సూసైడ్ చేసుకోవడానికి గల కారణాలు ఏంటి అన్న కోణంలో రీ-ఇన్వెస్టిగేషన్ చేస్తున్నట్టు సమాచారం తెలిసింది. ఈ కేసులో ప్రధాన నిందితులు కోసం అన్వేషణ చేస్తున్నట్లు తెలిసింది. ఈ కేసుకు సంబంధించి ఆధారాలు పోలీసులకు అందినట్టు, వారిని చార్జ్ షీట్ లో చేర్చనున్నట్లు సమాచారం తెలిసింది. మర్డర్ కేసులో కొంతమందిని రిమాండ్ చేసే అవకాశాలు కూడా ఉన్నట్టు తెలుస్తుంది.కేసును రీ-ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా ఎసిపి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో చెన్నై పోలీసులు బృందం శ్రీకాళహస్తి కి చేరుకున్నారు.. ఆర్డర్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ మొదలు పెట్టి, శ్రీకాళహస్తి జనసేన పార్టీకి చెందిన పేట చంద్రశేఖర్‌ను గంటకిపైగా ప్రాథమికంగా విచారణచేశారు. కొంత మందిని విచారణ చేసి పరిస్థితులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలల్లో సంచలనం రేపిన ఈ కేసును ఆంధ్రప్రదేశ్‌కి ట్రాన్స్ఫర్ చేసుకోవడానికి కొంత మంది బలంగా ప్రయత్నాలు చేశారని, వారి ప్రయత్నాలు విఫలించి చివరికి ఈ కేసును పూర్తి స్థాయిలో చెన్నై పోలీసులు విచారించి ఛార్జ్ షీటు దాఖలు చెయ్యనున్నారు. ఇది ఇలా ఉండగా ఈ కేసును సిబి, సిఐడి, సిబిఐకి ట్రాన్స్ఫర్ చెయ్యాలని వినుత కోటా దంపతులు తరపున న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు సమాచారం తెలిసింది. ఈ కేసులో పెద్ద రాజకీయ కుట్ర ఉందని, తమని కావాలని కేసులో ఇరికించారని మొదటి నుంచి వినుత కోటా దంపతులు చెప్తూ ఉండడం, ఇప్పుడు ఆ కోణంలో పోలీసులు విచారణ మొదలవ్వడంతో రాష్ట్ర రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. చూడాలి ఈ కేసులో ఇంకెన్ని ట్విస్టులు, మలుపులు వెలుగులోకి రానున్నాయని పట్టణ ప్రజలు తెలియజేశారు.

# నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ప్రారంభించారు.బుధవారం ఏర్పేడు మండలం, గుడిమల్లం గ్రామంలోని పరశురామేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘం సభ్యురాలు ఏర్పాటు చేసిన నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కాఫీ కేంద్రం నిర్వహణ తీరుపై సంఘ సభ్యురాలతో ఆరా తీశారు. అనంతరం అక్కడ ఉన్న సభ్యులతో కలిసి కాఫీని రుచి చూశారు. దేవాలయానికి సమీపంగా నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఈ దేవాలయాన్ని దర్శించడానికి వస్తున్న యాత్రికులకు, భక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అనంతరం డిఆర్‌డిఏ పిడి శోభన్ బాబు జిల్లా కలెక్టర్‌కు వివరిస్తూ గుడిమల్లం గ్రామం గాయత్రి సంఘ సభ్యురాలు అయిన డి.శశికళకు ఎస్‌సిఆర్‌పి, డిఆర్‌డిఏ, పీఎంఈజిపి రుణం క్రింద మొత్తం రూ.9లక్షలను సప్తగిరి గ్రామీణా బ్యాంకు పాపానాయుడు పేట బ్రాంచ్ వారు మంజూరు చేశారన్నారు. ఈ బ్యాంక్ రుణం నుండి రూ.5.90 లక్షలతో నేటివ్ అరకు కాఫీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్‌కి వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడి ప్రభావతి, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి , ఏర్పేడు తాహసిల్దార్ భార్గవి, ఎంపీడీవో సౌభాగ్యం , ఏర్పేడు మండల ఏపీఎం నేటివ్ అరకు కాఫీ ప్రతినిధి గిరి , సంఘ మిత్రలు, మహిళా సంఘ సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# కుప్పంను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి సీఎం ప్రత్యేక ప్రణాళికలు

**నియోజకవర్గంలో పలు పరిశ్రమల స్థాపన వలన స్థానిక యువతకి ఉపాధి అవకాశాలు**

**జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కాలనీలా అభివృద్ధి కొరకు రూ.210 కోట్ల నిధులతో ప్రణాళికలు అమలు**

**ఈ ఆర్థిక సంవత్సరం 31.12.25 తేదీ నాటికి 120 కోట్ల రూపాయలు ఎస్సీ, ఎస్టీ కాలనీలో అభివృద్ధి చేయడానికి నిధులు ఖర్చు**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కుప్పం ప్రాంతాన్ని ఆధ్యాత్మిక, పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయుచున్నాడు అని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్



పేర్కొన్నారు. బుధవారం శాంతిపురం మండలం దండి కుప్పం గ్రామపంచాయతీ దండి కుప్పం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కడపిడి వికాస్ మరమ్మత్, ఆర్డిఓ, శ్రీనివాసరాజు, డి.ఎస్.పి పార్థసారథి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతిపురం మండలం రామకుప్పం మండలంలోని రైతులు కుప్పం నియోజకవర్గం ముందు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఏర్పోర్ట్‌కు భూములు ఇవ్వడానికి సానుకూలంగా ముందుకు వచ్చిన తగిన నష్టపరిహారంతో పాటు వారి గృహాలు భూములు పశుసంపద సంరక్షణ కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టి అన్ని విధాల భూములు కోల్పోయిన రైతులకు సహాయ సహకారాలు అందిస్తామని ఇందుకోసం కావలసిన నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి అందజేసి తగిన పరిహారం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు కుప్పం ప్రాంతంలో ఎయిర్పోర్ట్ రావడం వల్ల పలమనేరు వీకోట మదనపల్లి ప్రాంతాల్లోని వ్యవసాయ ఉత్పత్తులు చెన్నై కలకత్తా, బెంగళూరు ముంబై లాంటి మహానగరాలకు ఎగుమతి చేసి ఈ ప్రాంతంలోని రైతులకు మంచి గిట్టుబాటు ధరతో పాటు వారికి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎయిర్పోర్ట్‌కి భూమి ఇచ్చిన వారికి ఎటువంటి అన్యాయం కలగకుండా ప్రభుత్వం ద్వారా రావలసిన రాయితీలు అందజేయడానికి నా వంతు కృషి చేస్తానన్నారు. 2013 ఎల్ఏఆర్ యాక్ట్ మరియు 2009 ఎల్ ఏ ఆర్ యాక్టులకు లోబడి భూ సేకరణ చేపడతామని తెలిపారు. ఇందులో రైతులకు ఎటువంటి అసౌకర్యం గాని కలిగిన నేరుగా నన్ను సంప్రదించవచ్చు అని జిల్లా కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు సుమారు 500 మందికి ఉపాధి దొరుకుతుం





దని తెలిపారు 2027 నాటికి విమానాశ్రయానికి అందుబాటులో తేవడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయుచున్నాయని తెలిపారు, ఈ విమానాశ్రయం వలన కుప్పం, చుట్టుపక్క ప్రాంతాలు ఆర్థిక అభివృద్ధి జరుగుతుంది. బెంగళూరుకు సమీపంలో ఉండటం వల్ల పలు ప్రయోజనాలు కలగతాయని తెలిపారు. చిత్తూరు జిల్లాలో 20 లక్షల జనాభా ఉన్నదని, ఎస్సీ ప్రజలు నాలుగు లక్షల మంది ఉన్నారని, ఎస్టీ ప్రజలు 65000 మంది ఉన్నారని, వారిని ఆర్థిక అభివృద్ధి చేయడానికి, జడ్పీ నిధులు, కేంద్ర నిధులు, జిల్లా నిధులు ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 210 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి ప్రణాళికలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 120 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని వివరించారు, ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తాసిల్దార్ ప్రకాష్ బాబు రైతులు మాజీ రెస్కో ఛైర్మన్ చక్రపాణి రెడ్డి ఎయిర్పోర్టుకు సంబంధించిన రైతులువ పాల్గొన్నారు.

# డ్రోన్ నిఘా నీడలో చిత్తూరు జిల్లా

**బహిరంగంగా మద్యం సేవించిన గుంపులపై వన్ టౌన్ పోలీసుల చర్య**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాలో ప్రజాశాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. జిల్లా మొత్తాన్ని నిరంతరం



డ్రోన్ నిఘాలో ఉంచి పర్యవేక్షిస్తున్న క్రమంలో, చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవి ప్రాంతంలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న నాలుగు గుంపులను పోలీసులు గుర్తించారు. డ్రోన్ కెమెరాల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని, బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్తూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గుంపులుగా చేరి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల దృష్ట్యా జిల్లాలో డ్రోన్ నిఘా కొనసాగుతుందని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి సడలింపు ఉండదని ఇన్స్పెక్టర్ స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ పెన్షన్లు

**టిడిపి జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ పెన్షన్లుపంపిణీ చేయడమే లక్ష్యమని తెలుగుదేశంపార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మి తెలిపారు. బుధవారం 35వ డివిజన్ పరిధిలోని భవాని నగర్‌లో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో వృద్ధాప్య పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీచేశారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో 98శాతం వరకు అమలు చేసిన ఘనత టిడిపి ప్రభుత్వందేనన్నారు. భవిష్యత్తులో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని చెప్పారు. వృద్ధాప్య పెన్షన్లను ఒకరోజు ముందే పంపిణీ చేస్తున్న ఘనత తమ ప్రభుత్వం దేని అన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ, శ్రీ తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, రాష్ట్ర మొగలిగారు కార్పొరేషన్ డైరెక్టర్



ఎస్వీఎం శ్రీధర్, మునిశేఖర్ రాయల్, సుబ్బు యాదవ్, జగన్ లక్ష్మీ మైనం సురేష్ చంద్రశేఖర్ రెడ్డి, పెంచలయ్య, సుజాత పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**బిజెపి నేత కోలా ఆనంద్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



కోలాఆనంద్ 2026 ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర కాలంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ప్రజలందరూ కొత్తకొత్త ఆశలు, ఆనందాలతో, సుఖ సంతోషాలుతో ఆయురారోగ్యాలతో ఉండాలనీ కోలా ఆనంద్ కోరారు. ఈ నూతన సంవత్సరం 2026లో ఆటంకాలు తొలగిపోయి జీవితం అద్భుతంగా, ఆనందంగా ముందుకు సాగాలని అదేవదేవుణ్ణి ఆశీస్సులు ఎల్లవేళలా శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని కోరుతూ పేరుపేరునా ఆంగ్ల నూతన సంవత్సరం శుభా కాంక్షలను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ తెలియజేశారు.

# పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ పెన్షన్లు

**టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ సుగుణమ్మ**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ చెప్పారు. 34 డివిజన్లోని భవాని నగర్ దేవేంద్ర థియేటర్ పక్క శివాలయం వీధిలో బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి సుగుణమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల 31వ తేదీల్లోపే అర్హులైన వృద్ధులు వితంతువులు, వికలాంగులకు పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని, ఇప్పటికే ఇచ్చిన హామీలలో ఈ 908% అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వం దేనిని చెప్పారు. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో క్లస్టర్



ఇంచార్జ్ మునిశేఖర్ రాయల్, యూనిట్ ఇన్చార్జ్ సురేష్‌కుమార్ వార్డు అధ్యక్షుడు భూపతి, వార్డు ప్రధాన కార్యదర్శి ప్రకాష్, వార్డు బూత్ కన్వీనర్ యశ్వంత్, సత్తు మధుసూదన్ యాదవ్, యుగంధర్ కోటమ్మ స్వాతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ : కలెక్టర్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** జిలాల్లో జనవరి నెలకు సంబంధించి సామజిక పెన్లను 2 లక్షల 67 వేల 481 మంది పెన్షన్ దారులకు రూ. 115.17 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. జిల్లాలోని కుప్పం నియోజకవర్గం నందు గల శాంతిపురం మండలం, దండి కుప్పం గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కడా పీడీతో కలసి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ప్రతీ నెల ఏ సమయానికి పెన్షన్ తీసుకుంటున్నారా? అని లబ్దిదారులను అడిగారు. సచివాలయ సిబ్బంది ప్రతీ నెల1వ తేదీ ఉదయమే తమకు పెన్షన్ అందిస్తున్నారని, ఒకొక్కసారి ఒక రోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్నారన్నారు. అదే విధంగా ఈనెల కూడా ఒకరోజు ముందుగానే బుధవారం తమకు పెన్షన్ అందిస్తున్నారని తమ ఆనందాన్ని తెలియజేసారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి పెన్షన్లను ఒక రోజు ముందుగానే డిసెంబర్, 31 వతేదీ ఉదయం 7 గంటల నుండి పెన్షన్ దార్లకు అందిస్తున్నామన్నారు. 31వ తేదీనే నూరు శాతం పెన్షన్ అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పెన్షన్‌ను తప్పనిసరిగా లబ్ధిదారుల ఇళ్ల వద్దే పంపిణీ చేయాలనీ, ఇంటి వద్ద పంపిణీ చేయకపోతే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. 31వ తేదీన తీసుకోని వారికి జనవరి 2వ తేదీన అందించడం జరుగతుందన్నారు. పెన్షన్ల పంపిణీకి జిల్లా రెవెన్యూ మరియు సచివాలయ సిబ్బంది ద్వారా అందించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరాజు తాసిల్దార్ ప్రకాష్ బాబు ఎంపీడీఓ ఏపీ ఆర్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పందుల పెంపకంతో ఉపాధి అవకాశాలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** శాస్త్రీయ పద్ధతులలో పందుల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని శ్రీవేంకటేశ్వర పశు వైద్య యూనివర్సిటీ డీన్ డాక్టర్ సురేష్ కుమార్ అన్నారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో పందిమాంసం ప్రత్యేకతలు, పరిశుభ్రమైన పందిమాంస ఉత్పత్తుల్లో పాటించవలసిన మెలకువలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే దశలోనే శాస్త్రీయ పందుల పెంపకంపై అవగాహనను పెంపొందించుకుని, స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 12 మంది విద్యార్థులు ఐదు నెలల పాటు శాస్త్రీయ పందుల పెంపకంపై శిక్షణనుపొందారు. శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య మాట్లాడుతూ..యూనివర్సిటీ చదువుకునే దశలోనే విద్యార్థులు ఉపాధిఽ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌పీటీ డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులకు ముందస్తు పండుగ

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌టీడీపీ జిల్లా అధ్యక్షులు షణ్ముగంరెడ్డి



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ఆంగ్ల నూతన సంవత్సరంలో పింఛన్ దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నగరి ఎం.ఎల్.ఏ గాలి భానుప్రకాష్ ఆదేశాలతో చిత్తూరు పార్లమెంట్, నగరి నియోజకవర్గం, పుత్తూరు మున్సిపాలిటీ, మొదటి వార్డులో కె.టి పురం, పాతపల్లూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను చిత్తూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగం రెడ్డి పంపిణీ చేశారు. పింఛను పంపిణీ అనంతరం మునిసిపల్ కమిషనర్ తో కలిసి వార్డు పరిధిలోని గ్రామం లో పర్యటిస్తూ ప్రజల నుండి సమస్యలు తెలుసుకొంటూ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంది అని అడిగి తెలుసుకుని, టాయిలెట్లు శుభ్రతను పరిశీలించారు. అదే విధంగా డ్రైనేజీ సమస్యపై తక్షణమే కాలవలను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ ను చల్లి శుభ్రతను పాటించాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి సచివాయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, పుత్తూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు సంతోష్, రామస్వామి రెడ్డి, మదన్, మురగేష్, రెడ్డి శివలింగం, అయ్యప్ప, మహేష్, నారాయణ, శశికుమార్, రవి, అర్జున్, ఆనంద్, కుమార్, మారిముత్తు, బొబ్బిలి,సంపత్రెడ్డి, రామరాజు, శేఖర్, విజయ, గణేష్, గోవిందస్వామి, పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలలో ఎస్పీడబ్ల్యూ విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఇటీవల ఎస్వీయూ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ కాలేజియేట్ జిల్లా స్థాయి సౌత్ జోన్ పోటీలల్లో పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. కబడ్డీ, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ పోటీల లో సత్తాచాటి బహు తులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ విద్యార్థులను ప్రత్యేక అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీ భారతి పాల్గొన్నారు.

## 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు

## రూ.360 వసూలు చేసిన పాఠశాల ఉపాధ్యాయులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కొత్త ఇండ్లు నందు ఉన్న మున్సిపల్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి160 విద్యార్థిని విద్యార్థులు కలిసి చదువుతున్నామని మాదగ్గర నుండి పబ్లిక్ పరీక్ష ఫీజు రుసుము గా ఒక్కొక్క విద్యార్థి నుండి 360 రూపాయలు ఉపాధ్యాయులు తీసుకున్నారని మేజర్ న్యూస్ కు బుధవారం విద్యార్థులు తెలిపారుఈ విషయమై ఎంఈఓ నటరాజ రెడ్డిని వివరణ కోరగాపబ్లిక్ పరీక్ష ఫీజు125 రూపాయలు అని ,అయితే అక్కడ హిందీ టీచర్ లేని కారణంగా వాలంటీర్ హిందీ టీచర్ ను ఏర్పాటు చేశామని వారికి జీతం ఇవ్వడానికి ప్రిన్సిపల్ ఉషారాణి విద్యార్థుల నుండి అదనపు రుసుము వసూలు చేసింది అన్నారు.

## తప్పిపోయిన పిల్లల ఆచూకీ లభ్యం



**యాదమరి, మేజర్ న్యూస్ :** గత నాలుగు నెలల క్రితం తప్పిపోయిన ఇద్దరు బాలురు ఆచూకీ ఎట్టకేలకు లభ్యమయ్యింది. వివరాలలోకి వెళితే మండల పరిధి పుల్లయగారి పల్లి సమీపంలోని ఓ స్వచ్ఛంద సంస్థ నుంచి ఇద్దరు పిల్లలు తప్పిపోయారని ఆ సంస్థ యాజమాన్యం యాదమరి పోలీసులకు అప్పట్లో పిర్యాదు చేసారు. దీనిపై కేసు నమోదు చేసిన స్థానిక ఎస్సై గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో తప్పిపోయిన శక్తివేలు, చిన్నారాజు ను తమిళనాడు రాష్ట్రం షోలింగర్ బంధువులు వద్ద ఉన్నట్లు గుర్తించారు. దీనితో బుధవారం స్థానిక పోలీసులు అక్కడికి వెళ్లి ఇద్దరు బాలురను తీసుకొచ్చి సంస్థ యాజమాన్యానికి అప్పగించారు.

## ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

### పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు



**పుత్తూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు పేదల సేవలో భాగంగా ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీలో పుత్తూరు మున్సిపాలిటీ 22వ వార్డు ఆరేటమ్మ కాలనీ నందు పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు, 22వ వార్డు కౌన్సిలర్ గాలి జీవరత్నం నాయుడు పాల్గొన్నారు. ఆయన సచివాలయ సిబ్బందితో కలిసి లబ్దిదారులకు పెన్షన్లు అందించారు.

## నూతన సంవత్సర వేడుకలు చట్టపరిమితుల్లోనే జరపాలి

**చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ టి. సాయినాథ్**



**సూచనలి...చిత్తూరు,(క్రైమ్):** చిత్తూరు జిల్లా ప్రజలు, మీడియా మిత్రులు, పోలీస్ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో, చట్టపరిమి తుల్లో జరుపుకోవాలని చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ టి. సాయినాథ్ కోరారు. డిసెంబర్ 31 రాత్రి నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారుల వద్ద చెక్‌పోస్టులు, పికెట్‌లు ఏర్పాటు చేసి రాత్రి 10 గంటల నుంచి వాహనాల తనిఖీలు ప్రారంభించి తెల్లవారుజామున వరకు కొనసాగిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిని బ్రీత్ అనలైజర్ ద్వారా గుర్తించి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగినా వెంటనే డయల్ 112, సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా చిత్తూరు పోలీస్ వాట్సాప్ నంబర్ 9440900005కు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ సాయినాథ్ తెలిపారు.

## నూతన సంవత్సరం వేడుకలు శాంతియుతంగా, జరుపుకోవాలి..ఎస్సై



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు బాధ్యతతో ప్రవర్తించి, భద్రతకు విఘాతం కలిగించరాదని రొంపిచెర్ల ఎస్ మధుసూధన్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేడుకల పేరుతో కొంతమంది గుంపులుగా చేరి గొడ వలు చేయడం, ఇతరులకు ఇబ్బంది కలిగించడం, రాత్రివేళల్లో అల్లరి చేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గుర్తుచేశారు. ఇలాంటి కార్యక్రమాలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. హైవే రోడ్లు, జంక్షన్లు, పల్లెల్లో వేడుకలు నిర్వహించడం కోసం అనుమతి తీసుకోవాలన్నారు. హోటల్స్, ధాబాస్ లలో అనుమతి లేకుం డా స్టేజ్లు ఏర్పాటు చేయడం, డీజే లు పెట్టడం, మైకుతో అధిక శబ్దం చేయడం వంటి కార్యక్రమాలు చేయరాదని తెలియజేశారు.శాంతి భద్రతల కోసం అదనపు పోలీసు పహారా నిర్వహిస్తామని, రాత్రి సమయంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తామని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## జాతీయ క్రీడాకారులకు చేయూత

**వడమాల పేట, మేజర్ న్యూస్** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) వడమాలపేట నందు చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయస్థాయికి అన్నపూర్ణ (జూడో) చేతన్ సాయి మరియు ధనుష్ (బీచ్ గ్రాప్లింగ్ రెజ్లింగ్) క్రీడల్లో ఎంపికయ్యారు. జాతీయ జూడో కు ఎంపికైన అన్నపూర్ణ జనవరి 19వ తేదీ మణిపూర్ కు, (బీచ్ గ్రాప్లింగ్ రెజ్లింగ్ కు ఎంపికైన చేతన్ సాయి మరియు ధనుష్ జనవరి 2వ తేదీ విశాఖపట్నం కు వెళ్లవలసి ఉంది. వీరికి పాఠశాల పూర్వ విద్యార్థి వడమాలపేట వాస్తవ్యులు ఢిల్లీ ప్రసాద్ గారు 6000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. పేద క్రీడాకారులను ఆర్థిక సహాయం అందించిన ఢిల్లీ ప్రసాద్ గారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయస్థాయిలో రాణించాలని కోరారు.



## శ్రీకాళహస్తి సబ్ డివిజనల్ పోలీస్ శాఖ హెచ్చరికలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ ,** శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో నూతన సంవత్సరం 2026 సందర్భంగా ప్రజలకు శ్రీకాళహస్తి డీఎస్పీ కే నరసింహమూర్తి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో ప్రజలు ఈ నూతన సంవత్సరం వేడుకలు బాధ్యతతో శాంతి యుతంగా జరుపుకోవాలని తెలిపారు.



## ఎంఈఓ రుక్మిణమ్మకు ఘన సన్మానం

**యాదమరి, మేజర్‌న్యూస్:** పదవీ విరమణ చెందుతున్న మండల విద్యాశాఖాధికారి రుక్మిణమ్మకు యాదమరి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ - 2 ప్రసాద్ మాట్లాడుతూ మండల విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె లేని లోటు ఎవరూ తీర్చలేరని, సహచర ఉపాధ్యాయులతో ఆమెకున్న బాంధవ్యం చిరస్థాయిగా నిలుస్తుందని చెబుతూ ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం పాఠశాల పెద్ద నిర్మాణ దాత విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణా రెడ్డి ఆమెను దుశ్శాలవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అటల్ స్మృతి సమ్మేళన్‌లో డాక్టర్ చంద్రప్ప

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పాయ్ అటల్ స్మృతి సదస్సును తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ స్థాయి సమావేశం ఓ ప్రైవేట్ కళాశాల నందు నిర్వహించినారు. ఈ కార్యక్రమం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మునికృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మునిసుబ్రమణ్యం , బిజెపి సీనియర్ నాయకులు మోహన్ బాబు పాల్గొన్నారు.ఈ అటల్ స్మృతి సదస్సుకు ముఖ్య ఉపన్యాసకులుగా తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప పాల్గొన్నారు.ఈ సదస్సులో ప్రధాన అంశాలుగా అటల్ బిహారీ వ్యక్తిత్వం మరియు సైద్ధాంతిక ప్రయాణం, దేశ నిర్మాణంలో అటల్ బిహారి పాత్ర మరియు అటల్ జి యొక్క సుపరిపాలన మరియు నరేంద్ర మోడీ జీ యొక్క వికసిత్ భారత్ సంకల్పం అంశాలపై మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సోమసుందర్ రెడ్డి సేవలు శ్లాఘనీయం

### ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు ఆనందబాబు



**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు బీసీ బాలుర సంక్షేమ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్గా పనిచేస్తూ పదవీ విరమణ చేసినసోమసుందర్ రెడ్డి సేవలు అత్యంత అభినందనీయమని పలమనేరు ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు ఆనందబాబు అన్నారు. స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ....సోమసుందర్ రెడ్డి తన సేవా కాలంలో 13 సార్లు ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం ఆయన విధుల పట్ల చూపిన చిత్తశుద్ధి, క్రమశిక్షణ, అంకితభావానికి నిదర్శనం అని పేర్కొన్నారు. హాస్టల్లో పిల్లల పట్ల ఆయన చూపిన ప్రేమాభిమానాలు క్రమశిక్షణ ఫలితంగా ఎంతో మంది విద్యార్థులు నేడు ఉత్తమ స్థానాల్లో స్థిరపడటం ఆయన సమర్థవంతమైన పనితీరును ప్రతిబింబిస్తుందని అన్నారు. సంక్షేమ శాఖకు ఆయన అందించిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షుడు నరసింహులు, కార్యదర్శి నారాయణ, పి.పి.ఎస్ సభ్యులు, ఎన్జీఓ సంఘం సభ్యులు, సంక్షేమ శాఖ అధికారులు, పలువురు ఉద్యోగులు, సాయి గార్డెన్ సిటీ నివాసులు పాల్గొన్నారు.

## ఓంశక్తి భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం



**గుడిపాల, మేజర్ న్యూస్ :** గుడిపాల మండలం గొల్లమడుగు గ్రామ పంచాయతీ చింతగుంటూరు గ్రామానికి చెందిన ఓంశక్తి మాలధారణ భక్తులు మేల్మరువత్తూరు వెళ్ళి రావడానికి 'జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో రెండు ఉచిత బస్సును ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి ఈ బస్సు యాత్రను జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, కూటమి పార్టీల నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓం శక్తి భక్తులు మాట్లాడుతూ, గత మూడేళ్లుగా తమ యాత్రకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న సంస్థ ఛైర్మన్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అలాగే సంస్థ డైరెక్టర్ గురజాల చెన్నకేశవులు నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు హేమాద్రి నాయుడు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

### నూతన సంవత్సర వేడుకల్లో శృతి మించితే కఠిన చర్యలు తప్పవు



**రామచంద్రపురం మేజర్ న్యూస్** నూతన సంవత్సర వేడుకల్లో శ్రుతిమించితే చర్యలు తప్పవని ఎస్సై భక్తవత్సలం యువతనుహెచ్చరించారు బుధవారం రాంచంద్రాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా సురక్షితంగా జరుపుకోవాలని కోరారు పిల్లలు పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వేస్ డ్రైవింగ్ త్రిబుల్ రైడింగ్ వంటివి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పు ఉన్నారు డిసెంబర్ 31 రాత్రి ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలన్నారు.

# పెన్షన్ పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



**శాంతిపురం మేజర్ న్యూస్** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా పేదలకు భరోసాని కల్పిస్తుంది అని టీడీపీ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. శాంతిపురం మండలంలో గ్రామాలలో ఉదయం 7 గంటల నుండి సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో వెంకటేపల్లి, సోగడబల్ల,రేగడ దిన్నెపల్లి, బెల్లకొగిల బెండనకుప్పం,ఎస్ గొల్లపల్లి, కోనేరు కుప్పం గ్రామాలలో పార్టీ కార్యకర్తలు నాయకులతో కలసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయో వృద్ధులు, వితంతులకు 4 వేలు, వికలాంగులకు 6 వేలు, డయాలసిస్ పేషంట్ల కు 10 వేలు, అనారోగ్యంతో మంచానికి పరిమితమైన వారికి 15 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని పేర్కొన్నారు. పేదల సేవలు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని,దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పేద ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ బిఆర్ లోకేష్ ఎంపీటీసీ రవి పంచాయతీ కార్యదర్శి జయప్ప గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన జనసేన నేత మధు రాయల్



**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులును మూడవ డివిజన్ జనసేన పార్టీ నేత చింతం శెట్టి మధు రాయల్ బుధవారం పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరములో ఎమ్మెల్యే చేపట్టబోయే ప్రతి పని విజయవంతం కావాలని, ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకున్న ట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో తిరుపతి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని జనసేన నేత మధు రాయల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కుప్పంలో ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సూచన మేరకు కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కర్లగట్టు పంచాయతీ వెంకటాపురం గ్రామంలో ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని జనసేనా పార్టీ ఇంచార్జీ, కాణిపాకం ఆలయ బోర్డు సభ్యులు డాక్టర్ బి వి నరేష్ తెలిపారు.ఈ సందర్భంగా బి వి నరేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ అభివృద్ధి, సంక్షేమే లక్ష్యంగా జనసేన పార్టీ పనిచేస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంను నిర్వహించి విజయ వంతం చేసిన వెంకటాపురం జనసైనికులు రాజు, జయచంద్ర, బాలచంద్ర, స్వామి మరియు గ్రామస్తులకు మరియు నాయకుల కృతజ్ఞతలు తెలిపారు.కుప్పం నియోజకవర్గంలో జనసేన పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేసి ప్రజలకు చేరువగా ఉండే కార్యక్రమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తాళ్లూరి శివ

**గంగాధర నెల్లూరు మేజర్ న్యూస్**

పాలసముద్రం మండల అధికారులకు ప్రజలకు పాలసముద్రం మండల టిడిపి అధ్యక్షులు తాళ్లూరి శివ నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం పనిచేసే వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నారు ఈ నూతన సంవత్సరంలో మన గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి. ఎం థామస్ ఆధ్వర్యంలో నూతన ఉత్సాహంతో పనిచేసే మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని ఆయన అన్నారు తరువాత ఆయన ఆదేశాలతో మండల టిడిపి నాయకులు అన్ని గ్రామాల్లో ముందస్తు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అరల్ నాదన్ శేఖర్ రాజు సాంబశివ రోసినాయుడు నవీన్ చౌదరి బాలాజీ నాయుడు వాసు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధినేత ఆదేశాలతో ముందస్తుగా ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ

**కుప్పం,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ముందస్తుగా ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ చేయడం జరిగిందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.కుప్పం మండలం, ఉర్లఓబనపల్లె గ్రామపంచాయతీ కూర్మాని పల్లె గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ సామాజిక భద్రత నూతన పింఛన్ ను ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పంపిణీ చేశారు. ఆంగ్ల నూతన సంవత్సరంలో భాగంగా పింఛన్ దారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాలతో ముందస్తుగా ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. అనంతరం తాగునీటి కుళాయి వద్ద అపరిశుభ్రతను శుభ్రం చేయాల్సిందిగా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, క్లస్టర్ ఇంచార్జి వేడి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# మండలంలో జోరందుకున్న అభివృద్ధి పనులు



**గంగాధర నెల్లూరు మేజర్ న్యూస్.** పాలసముద్రం మండలంలో అభివృద్ధి పనులు జోరు అందుకున్నాయి. మండల టిడిపి అధ్యక్షులుగా తాళ్లూరి శివ నాయుడు ఎన్నికైన తరువాత ఆయన గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ సహకారంతో పలు పంచాయతీ గ్రామాల్లో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన గ్రామాల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామాలకు కావలసిన మౌలిక వసతులను కల్పించాలని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు దీంతో అధికారులు గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు దీంతో గ్రామాల రూపు రేఖలు మారనున్నాయి అదే కాకుండా గ్రామ స్థాయి నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి రాబోయే పంచాయతీ ఎన్నికల్లో అన్ని పంచాయతీలు టిడిపి ఏకగ్రీవం చేసుకునే విధంగా నాయకులతో ప్రజలతో సమావేశాలు నిర్వహించి అందరిని ఏకతాటిపైకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు అని టిడిపి నాయకులు అంటున్నారు.

## తిరుమలలో టీటీడీ చైర్మన్ తనిఖీలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్న నేపథ్యంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు బుధవారం సాయంత్రం శ్రీవారి ఆలయ ప్రాంగణం, లడ్డూ కౌంటర్ల వద్ద తనిఖీలు నిర్వహించారు. టీటీడీ కల్పించిన సౌకర్యాలపై శ్రీవారి ఆలయం వద్ద వైకుంఠ ద్వార దర్శనం చేసుకుని వెలుపలకు వచ్చిన భక్తులతో స్వయంగా మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. దర్శన క్యూలైన్లలో ఎలాంటి అసౌకర్యానికి తావు లేకుండా టీటీడీ ఏర్పాట్లు చేసిందని భక్తులు చైర్మన్ వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం లడ్డూ కౌంటర్ వద్దకు చేరుకున్న చైర్మన్ లడ్డూ విక్రయాలు, సిబ్బంది పనితీరును పరిశీలించి భక్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. లడ్డూ రుచి, నాణ్యత అద్భుతంగా ఉందని, కావాల్సినన్ని లడ్డూలు దొరుకుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. అధి



కారులు వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా రోజుకు 4.80 లక్షల లడ్డూలను తయారు చేస్తున్నట్లు చైర్మన్‌కు వివరించారు. అన్ని కౌంటర్లు తెరిచి ఉంచి ఎలాంటి జాప్యం లేకుండా భక్తులకు లడ్డూలు విక్రయించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో టీటీడీ బోర్డుసభ్యులు శాంతారామ్, నరేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## మహాశివరాత్రి సాంస్కృతి కార్యక్రమాలకు దరఖాస్తులు ఆహ్వానం

### ఈఓ టి.బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 10 నుండి ఫిబ్రవరి 23 వరకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు 2026 సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల గ్రామోత్సవములకు సాంస్కృతిక కళావేదిక నందు నిర్వహిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలులో పాల్గొనుటకు ఆసక్తి గల కళాకారులు వారి యొక్క దరాఖాస్తులు జనవరి 15 లోపల కార్యాలయం పని వేళలులో నేరుగా గాని/దేవస్థానం ఈ-మెయిల్ ద్వారా చేసుకోవాలి అని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి టి బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గడువు తేది ముగింపు తదుపరి ఎటువంటి దరఖాస్తులు స్వీకరించబడవని తెలియచేశారు.





## టీటీడీకి రూ.కోటి విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:**

గుంటూరుకు చెందిన విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య బుధవారం టీటీడీ శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. దాతను చైర్మన్ అభినందించారు.

## టీటీడీకి రూ.20 లక్షలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** బెంగుళూరుకు చెందిన ఎస్పీ మైక్రో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ బుధవారం శ్రీ బాలాజీ



ఆరోగ్య వరప్రసాదిని పథకానికి రూ.10,07,777 విరాళంగా అందించారు. అదేవిధంగా తమిళనాడు రాష్ట్రం శివకాశికి చెందిన స్టాండర్డ్ మ్యాచ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీవేంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టుకు రూ.10లక్షలు విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థల ప్రతినిధులు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈఓ సి.హెచ్. వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు.

## వైకుంఠ ద్వాదశి సందర్భంగా శాస్త్రోక్తంగా చక్రస్నానం

**తిరుమల, మేజర్‌న్యూస్:** వైకుంఠ ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమలలో బుధవారం తెల్లవారు జామున స్వామివారి పుష్కరిణి తీర్థ ముక్కోటి నిర్వహించారు. సుదర్శన చక్రత్తాళ్వార్‌ను స్వామి పుష్కరిణి వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లి చక్రస్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.







## తుమ్మలగుంటలో వైభవంగా ద్వాదశి వేడుకలు

### వైకుంఠ ద్వార దర్శనంకు భారీగా క్యూకట్టిన భక్తులు
### అందరికీ దర్శనం చేయించిన చెవిరెడ్డి మోహిత్రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన తుమ్మలగుంట ఆలయం భక్తులతో కిటకిటలాడగా ద్వాదశి రోజున కూడా ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు భక్తులు తాకిడి తగ్గలేదు. ఆలయం వెలుపల క్యూలైన్లలో



భక్తులు నిలబడగా వీలైనంత త్వరగా దర్శనం కల్పించాలని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి సిబ్బందికి సూచించారు. ఆయనే దగ్గరుండి ఆలయంలోపల భక్తులు అందరికీ దర్శనం చేయించారు. భక్తులకు అర్చన, హారాతులతో పాటు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయంలో కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి ద్వాదశి పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు అభిషేకం నిర్వహించి భక్తులకు కనువిందు కలిగించారు. అలాగే చక్రతాళ్వార్కు అభిషేకం చేసి భక్తులకు ఆ నీటిని తీర్థంగా పంపిణీ చేశారు.

**వైకుంఠ ద్వారంలో పలువురు ప్రముఖులు...** తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన వైకుంఠ ద్వారంలో పలువురు ప్రముఖులు ప్రవేశించారు. చిత్తూరు నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త విజయానందరెడ్డి కుటుంబ సమేతంగా తన అనుచరులతో కలసి స్వామిని దర్శించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి వారికి సాదర స్వాగతం పలికి దర్శనం చేయించారు. వైకుంఠ ద్వార ప్రవేశం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పలువురు రెవెన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సైతం ఆలయంలో స్వామిని దర్శించి వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు.

**వేడుకగా స్నపన తిరుమంజనం...** తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం ముగిసిన తరువాత ద్వాదశి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవర్లును పుష్కరణి వద్దకు తీసుకువెళ్లి చక్రతాళ్వార్లతో కలపి శాస్త్రోక్తంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్రెడ్డిలుపాల్గొన్నారు. నూతన ఆంగ్ల సంవత్సరంను పురస్కరించుకుని గురువారం వైకుంఠ ద్వారంను తెరచి వుంచుతున్నట్టు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి తెలిపారు. భక్తులు స్వామిని దర్శించి వైకుంఠ ద్వార ప్రవేశం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# బలమైన అడుగులకు 2025 పునాది వేసి, ఓ మైలురాయిగా నిలిచింది

**అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకునేందుకు పునాదులేసింది**
**చిత్తూరు పార్లమెంటు దశను మార్చేదిశగా గొప్ప సంస్కరణలకు నాంది పలికింది**
**ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 2047 విజన్ను సాకారం చేసేందుకు దోహదం చేసింది**
**చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుచిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు**

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** “2025“ బలమైన అడుగులకు పునాది వేసి, ఓ మైలురాయి నిలిచిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయ పడ్డారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకునేందుకు పునాదులేసిందని చెప్పారు. చిత్తూరు పార్లమెంటు దశను మార్చేదిశగా.., గొప్ప సంస్కరణలకు నాంది పలికిందన్నారాయన. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 2047 విజన్ను సాకారం చేసేందుకు దోహదం చేసిందన్నారు. 2025కు వీడ్కోలు పలుకుతూ.., 2026 ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నట్లు బుధవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు. అదే సమయంలో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు ఆయన ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. అంతేకాకుండా 2025లో చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధిలో తాను భాగస్వామ్యమైన అంశాలను నెమరు వేసుకున్నారు. 2024-2025 వార్షిక సంవత్సరంలో చిత్తూరు పార్లమెంటు పలు అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామీణ ప్రాంతాల ప్రగతిలో భాగంగా సిసి రోడ్లు, అ‘గన్ వాడి సెంటర్లకు ప్రహరీ గోడల నిర్మాణాలు, గోకులం షెడ్లు, పశువు దాహార్తిని తీర్చేందుకు తొట్ల ఏర్పాటు కోసం సుమారు 5కోట్ల రూపాయల ఎంపీ నిధు లు, అదేవిధంగా 7 వరకు నరేగా ఫండ్స్ మంజూరు చెసిన ట్లు పేర్కొన్నారు. ఇందులో కొన్ని పనులు పూర్తి కాగా, మరికొన్ని ప్రారంభ దశలో ఉన్నాయ న్నారు. చిన్న తరహా, పెద్ద తరహా పరిశ్రమల ఏర్పాటుతో చిత్తూరు పార్లమెంటులో నిరు ద్యోగ సమస్యకు పరిష్కారం చూపవచ్చునన్న దృఢ సంక ల్పంతో చిత్తూరు కేంద్రంగా



ఎం.యస్.ఎం.ఈ ల పై యువతీ యువకులకు అవగా హన సదస్సును నిర్వహించి, యువతను చైతన్య పరిచినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఇది సత్ఫలితాలను ఇస్తోందన్నారు. చిత్తూరు పార్లమెంట్ పరిధిలో ఏటా మామిడి రైతుల పడుతున్న కష్టాలను తాను స్వయంగా చూశానని చెప్పిన ఎంపీ దగ్గుమళ్ళ,.. చిత్తూరు పార్లమెంటు వేదికగా మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పంతో, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రం దృష్టిలో ఉంచి, మ్యాంగో బోర్డు సాధన కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సుమారు 50 లక్షల రూపాయల వరకు ఆర్తులకు ఆపన్న హస్తాన్ని అందిచినట్లు చెప్పారు. అలాగే పాకాల రైల్వే స్టేషన్కు సంబంధించి, రైల్వే డిపో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంలో కదలికలు తీసుకొచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా చిత్తూరు నుంచి కాట్పాడి వరకు రైల్వే డబుల్ ట్రాక్ రోడ్లు.., కాణిపాకం , కుప్పం మీదుగా బెంగళూరు వరకు జాతీయ రహదారుల ఏర్పాటుకు తన శ్రమ ఫలితంగా బీజం పడిందన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో లక్షల రూపాయలతో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాలను పూర్తి చేసినట్లు చిత్తూరు ఎంపీ గుర్తు చేశారు. కుప్పం, చిత్తూరు కేంద్రంగా కేంద్రీయ విద్యాలయాల స్థాపనకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు చెప్పారు. తాజాగా ఎంపీ నిధులతో జీడి నెల్లూరు నియోజకవర్గంలోని పంచాయతీలకు 20 ఈ-ఆటోలను అందించిన విషయాన్ని ఆయన సందర్భంగా తెలియజేశారు. ఏది ఏమైనా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి పరంగా 2025 సంవత్సరం ఓ మైలురాయి నిలిచిందనడంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు.

## పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హెల్మెట్పై అవగాహన ర్యాలీ

**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు పరిరక్షణ సమితి సంస్థ అధ్యక్షుడు నరసింహులు, కార్యదర్శి నారాయణల ఆధ్వర్యంలో పట్టణంలో ఎన్జీఓ హెూం నుండి హెల్మెట్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పలమ నేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భ ంగా సీఐ మోహన్ రెడ్డి మాట్లాడు తూ జనవరి 1వ తేదీ నుంచి ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు తప్పనిసరిగా శిరస్త్రాణం (హెల్మెట్) ధరించాలని స్పష్టం చేశారు. హెల్మెట్ ధారణ వాహనదారుల ప్రాణ భద్రతకు అత్యంత అవసరమని తెలిపారు. ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు ఆనందబాబు మాట్లాడుతూ.... సెల్ఫో న్లో మాట్లాడుతూ వాహనాలు నడపడం, లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు అప్పగించడం, రహదారి నియమాలు పాటించకపోవడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతి వేగం వంటి కారణాల వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలను అప్రమత్తం చేయాలనే ఉద్దే శంతో పలమనేరు పరిరక్షణ సమితి చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం అభినందనీయమని అన్నారు. పట్టణం లోని ప్రధాన వీధుల గుండా హెల్మెట్లు ధరించి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించిన అనంతరం, పి.పి.ఎస్ అధ్యక్షుడు నరసింహులు ర్యాలీలో పాల్గొన్న ప్రజల చేత హెల్మెట్ ధారణ ప్రతిజ్ఞ చేయించి, తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ రెడ్డితో పాటు పోలీసు సిబ్బంది, పి.పి.ఎస్ సభ్యులు విజయకుమార్ రెడ్డి, పొన్ముడి, విజయకుమార్, రామచంద్ర, రెడ్డప్ప, శ్రీపురం సీతారామయ్య, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.







## టిడిపి ఉపాధ్యక్షురాలు మంజులమ్మకు ఘన సన్మానం

**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు నియోజకవర్గం లోని పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా మంజులమ్మను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి సన్మానించారు. కొలమాసనపల్లి గ్రామంలోని వారి స్వగృహం వద్ద ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సాధారణ కార్యకర్త నుండి జిల్లాస్థాయిలో పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యునికి పేరుపేరునా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాస్థాయిలో పదవి రావడంతో మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి భారీ కేక్ ను కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరత్నం, సల్వరాజ్, పెద్దబ్బ, సెల్వరాజ్, జగదీష్, గిరి,డీలర్ రెడ్డప్ప, టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని పెళ్లకూరు గ్రామం తెలుగుదేశం పార్టీకి చెందిన తిరుపతి పార్లమెంట్ రైతు విభాగ కార్యానిర్వాహక కార్యదర్శి నూతలపాటి ప్రసాద్ నాయుడు మండల అధికారులకు,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో మండల లోని రైతులు, శ్రామికులు, కర్షకులు, ఉద్యోగులు, మహిళలు, వ ృద్ధులు, పిల్లలు, విద్యార్థులు, తదితర అన్ని వర్గాల ప్రజలు ఆయు:రారోగ్య, సుఖశాంతులతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలు ఎంచుకుని అభివ ృద్ధిపథాన నడావాలని నడిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలో ప్రజలు ప్రశాంతంగా జీవించాలని... ప్రజలకు ఏ కష్టం, ఇబ్బంది వచ్చినా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుమరియు ఎన్డీఏ కోటమిమీ నాయకులు మీ వెంటే ఎప్పుడూ అందుబాటులోఉంటామన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోండి

### ఎస్ఆర్ పురం ఎస్ఐ సుమన్



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎవరైనా రోడ్లపై అరుపులు కేకలు వేసుకుంటూ వారి ద్విచక్ర వాహనాలు అతివేగంగా పోనిస్తూ ప్రజాశాంతికి భంగం కలిగించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని బుధవారం సాయంత్రం నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ డ్రింకింగ్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించి కేసులు నమోదు చేస్తామని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి 15 రోజులు జైలు శిక్ష లేదా పదివేల రూపాయలు జరిమానా విధించబడుతుందని తెలిపారు. ఎస్ఆర్ పురం మండలం అంతా పోలీసులు ప్రత్యేక నిఘా ఉందని. అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేటు ఉద్యోగులు స్టూడెంట్స్ ఇన్వాల్వ్ అయినట్లయితే వారి ఆఫీసులకి కంపెనీలకి కాలేజీలకి పోలీస్ రిపోర్ట్ పెట్టడం జరుగుతుందని అలాగే వైన్ షాపులో 10 గంటల వరకే ఉంటాయి ఆపై ఉన్నట్లయితే చర్యలు తీసుకుంటామని మైనర్స్ కి మందు అమ్మినట్లు తెలిసినట్లయితే చాలా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సుమన్ తెలిపారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**పాకాలలల, మేజర్న్యూస్..** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు బుధవారం ఒక్కరోజు ముందే కావలి వారి పల్లి పంచాయతీలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళ నాయకురాలు కృష్ణమనేని సావిత్రి ప్రభాకర్ నాయుడు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన శ్రీధర్ యాదవ్

**గంగాధర నెల్లూరు మేజర్ న్యూస్.** గంగాధర నెల్లూరు మండలంలోని నెల్లేపల్లి పరిధిలో జిల్లా యాదవ సాధికారిక సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త సంవత్సరం అందరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ దారులకు ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేశారన్నారు. అదేవిధం గా పేద ప్రజల గురించి ఆలోచించే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఆయన అన్నారు ఈ నూతన సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఈ రాష్ట్ర మరింత అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## అవ్వ, తాతల ముఖాల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** కొత్త సంవత్సరం జనవరి ఒకటో తేదీకి ముందు రోజే అవ్వ తాతలకు వృద్ధాప్య పెన్షన్లను పంపిణీ చేసి వారి ముఖాల్లో చిరునవ్వుచూడటమే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత జేబి. శ్రీనివాస్ అన్నారు. బుధవారం నగరంలోని కోర్లగుంట, సంజయ్‌గాంధీ కాలనీ, వార్డుల లో వృద్ధాప్య పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత జేబీ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగాపాల్గొని వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు అందజేశారు. కొత్త ఏడాది ముందు రోజే అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందించి వారి ముఖాల్లో ఆనందం చూసామన్నారు. ప్రజలకు కష్టకాలంలో అండగా ఉండేది తెలుగు దేశం పార్టీ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం, రెండు కళ్లుగా భావించి అనునిత్యం వాటి గురించే ఆలోచిస్తూ ఉంటారని అలాంటి దార్శనికత కలిగిన నాయకుడి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతొందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల అధ్యక్షులు, బూత్‌కన్వినర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆనందంగా గడపాలి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** 2026 నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆనందంగా గడపాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని ఆశీస్సులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీకి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కీ, తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజా ప్రతినిధులకు, పాత్రికే మిత్రులకు, ప్రజలందరిపై ఉండాలని తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ కొత్త ఏడాది ఆరంభం కానున్న తరుణంలో ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2026 సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. 2026లో.. ప్రతి ఇంటా సుఖ శాంతలు వెల్లివిరియాలని, 2026 ప్రతి ఒక్కరి ఇంట్లో ఆనందం నింపాలన్నారు.



## పి.ఆర్.టి.యు,డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**యాదమరి, మేజర్‌న్యూస్:** పి.ఆర్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.యం. గిరిప్రసాద్ అధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి కె.రాజేంద్రప్రసాద్‌చే 2026నూతన సంవత్సరం పిఆర్‌టియు డైరీ,వాల్ క్యాలెండర్, స్టికర్ క్యాలెండర్‌లను ఘనంగా ఆవిష్కరణ చేయడం జరిగింది. డి.ఇ.ఒ మాట్లాడుతూ పిఆర్‌టియు. డైరీ టీచర్స్‌కి చాలా ఉపయోగకరంగా ఉంది. నూతన సంవత్సరంలో నూతన ఉత్సహంతో విద్యాఅభివృద్ధికి కృషి చేయాని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లాగౌరవాధ్యక్షులు వి.ప్రకాష్ రెడ్డి, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కన్నన్, విజయభాస్కరరెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేంద్ర, రాష్ట్ర కౌన్సిలర్స్ సుదర్శన్, బాస్కరరెడ్డి, శంకర్, వేణు గోపాల్, బాబు రెడ్డి, సురేష్‌రెడ్డి, ఏకాంబరం, రేఖా, వాణి, విజయలక్ష్మి, శారద, ప్రతాప్, శివప్రసాద్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ కి నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ జనసేన పార్టీ నాయకులతో కలిసి సూళ్లూరుపేట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానించి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ,అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించి,ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తూ నియోజకవర్గ ప్రజల మన్ననలు అందుకుంటున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే భవిష్యత్తు లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు, నాయుడుపేట ఎఎంసీ డైరెక్టర్లు గిండి సతీష్,కామిరెడ్డి కేశవురెడ్డి , కుందం సొసైటీ డైరెక్టర్ గురునాథం, పెళ్లకూరు మండల అధ్యక్షులు మల్లం విజయ్,పెళ్లకూరు మండల ఉపాధ్యక్షులు కుంపటి శ్రీను, జనసేన నాయకులు శోభన్ సందీప్, తాళ్ళ రెడ్డి శ్రీనివాస్, జ్యోతిష్,వీర మహిళలు రోహిణి, సల్మా తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్లను పంపిణీ చేసిన ఏపీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఆనందం కలిగించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక రోజు ముందుగానే సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీకి ఆదేశాలు జారీ చేశారు అని ఏపీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం తెలిపారు. ఇందులో భాగంగా శాంతిపురం మండలం లోని రాళ్ళబూదుగూరు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన డయాలసిస్ పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా డయాలసిస్ పేషెంట్లు రాధమ్మ, వాణి ప్రసాద్‌లకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున పెన్షన్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధాప్య, వికలాంగుల, వితంతు తదితర సామాజిక భద్రతా పెన్షన్ల లబ్ధిదారులు ప్రయోజనం పొందారు. నూతన సంవత్సరానికి ఒక రోజు ముందుగానే పెన్షన్ అందడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని గ్రామస్తులతో పేర్కొన్నాను. అనంతరం గ్రామంలో కోదండ రామస్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నందిగం ఉదయ్ కుమార్, రెస్కో డైరెక్టర్లు బసవరాజు, చలపతి, నాయకులు జయరాజ్, కుమార్, మురళి, వాజిద్, నారాయణ, పంచాయతీ కార్యదర్శి శివ శంకరయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీకి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంకీ, తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజా ప్రతినిధులకు, పాత్రికే మిత్రులకు,ప్రజలందరికీ కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. “2026నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సంవత్సరం మీపై ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలియజేశారు. 2026సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, సుఖశాంతులతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. కాల ప్రవాహంలో ఎదురొచ్చే మంచి చెడులు, కష్ట సుఖాలను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటూ ఆశావహ దృక్పథంతో తమ జీవితాలను చకదిద్దుకోవాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఆ దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సారధ్యంలో నియోజకవర్గం మండలాలు గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.



## మండల సచివాలయం విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం సందర్భంగా మండల సచివాలయానికి నూతనంగా రంగులు వేసి,విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేశారు. నేడు ఒక్క రోజే కాకుండా ప్రతిరోజు ఈ విద్యుత్ దీపాలంకరణ అలాగే ఉంచుతున్నట్లు, ప్రతిరోజు సాయంకాలం విద్యుత్ దీపాలను వేయున్నట్లు ఎంపీడీవో ఏపీఆర్.కుమార్ అన్నారు. విద్యుత్ కాంతులతో మండల సచివాలయం చూడ ముచ్చటగా అందంగా కనిపిస్తోంది ప్రజలు తెలిపారు.




## ఆప్కాస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### పదవి విరమణ కార్యక్రమంలో సిఐటియు డిమాండ్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేర్‌లో అగ్రికల్చర్ ఫామ్‌లో పని చేస్తున్న ఆప్కాస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు బుధవారం థామస్ ఉద్యోగ విరమణ సమావేశంలో డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా థామస్ వ్యవసాయ పంటలతో పాటు అనేక రకాల సేవలు అందించారని కొనియాడారు. సంవత్సరాల కొద్ది పని చేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అన్ని రకాల కార్మికులకు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు చేసిన ఆప్కాస్‌లో వున్న కార్మికులకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వీరికి కూడా 62 సంవత్సరాలు చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరాల కొద్ది పనిచేస్తున్న ఉద్యోగ భద్రత లేకపోవడం దారుణం అన్నారు. అనేక రకాల ఇబ్బంది ఎదుర్కొంటూ ఎందుకు పనిచేసేందుకు ప్రధానమైన కారణం ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి ఎప్పటికైనా ఉద్యోగ భద్రత ఉంటుందని ఆశతో పనిచేస్తున్న ఆశ నెరవేరడం లేదని తెలిపారు. ఆప్కాస్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు నిరంతర అండగా ఉంటుందని తెలిపారు. ఆప్కాస్ ఉద్యోగుల సంఘం నాయకులు రవి, మునిరాజాలు మాట్లాడుతూ రాష్ట్రం లోనే మొట్టమొదటిసారి ఆప్కాస్ కార్మికులు పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామని సంతోషంగా ఉందని తెలిపారు. ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు చినబాబు మాట్లాడుతూ కార్మికులకు అండగా నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా అందరూ ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు. అనంతరం పదవీ విరమణ పొందిన థామస్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

